TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguj yothidaily.in

PRGI NO TGTEL/25/A2223

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 113 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | బుధవారం 2 సెప్టెంబర్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

హాస్తంలో హై టెన్షన్!

- తెలంగాణలో హాట్‌టాపిక్‌గా మారిన ఢిల్లీ పరిణామాలు
- మంత్రులంతా ఢిల్లీ బాట పట్టడంతో వేడెక్కిన రాజకీయాలు...
- నేతలు ,మంత్రులు, ముఖ్యమంత్రులు ఢిల్లీ బాట పట్టడం చరిత్రలో తొలి సారి..
- మంత్రివర్గ విస్తరణ జరుగుతుందా...?
- రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి బెడ్తూ భాయమైందా...!!

హైదరాబాద్

ఒక్కసారిగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు హస్తినా బాట పట్టడం తో ఢిల్లీలో ఇంకా ఏమైనా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయా అన్న గందరగోళం తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఎక్కడ చూసినా చర్చనీయాంశంగా మారింది. మరికొంతమంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధిష్టానం ఉద్వాసన పలికి సీనియర్ నేతలకు అవకాశం కలగనిం దని.. మరి కొంతమంది కొండ సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించలని యోచిస్తున్నారని వీరిని అందుకే ఢిల్లీకి ఆహ్వానించినట్లు కాంగ్రెస్ వర్గాల్లో కొందరు వెల్లడిస్తున్నారు. అందువల్లనే పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, బట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తోపాటు మంత్రి వర్గాన్ని సీనియర్ నేతలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఉన్న - మిగతా 7లో

భారత జీడీపీ వృద్ధిపై ప్రధాని మోదీ హర్షం

- రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలు
- ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రధాని మోదీ వీడియో సందేశం
- రాహుల్ గాంధీకి పరోక్ష చురకలు
- విపక్షాల అసత్య ప్రచారాలకు జీడీపీ లెక్కలే సమాధానమన్న మోదీ

బీజేపీ నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం

- తెలంగాణలో బీజేపీ నాయకులు, కార్యకర్తల అరెస్టులపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం
- నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తోంది
- నల్గొండకు బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలను గృహ నిర్బంధంలో ఉంచడం అప్రజాస్వామికం
- ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి నిరసన తెలిపేందుకు, తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు హక్కు ఉంటుంది
- ప్రశ్నలకు సమాధానం చెప్పుకుండా, ప్రశ్నలు అడిగిన వారినే అరెస్టు చేస్తున్నారు

హైదరాబాద్

బీజేపీ కార్యకర్తల అరెస్ట్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్యం లో ప్రతి పౌరుడికి నిరసన తెలిపేందుకు, తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు హక్కు ఉంటుందని, కానీ తెలంగాణలో ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ, వైఫల్యాలను ప్రశ్నించినందుకు, జవాబుదారీతనం కోరినందుకు ప్రతిపక్ష నాయకులను నిర్బంధిస్తున్నారంటూ కేంద్ర మంత్రి మండిపడ్డారు. బాధితులను పరామర్శించడానికి నల్గొండకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, ఎమ్మెల్యేలు, ఇతర సీనియర్ బీజేపీ నాయకులను గృహ - మిగతా 7లో

ఎన్‌పీఎస్‌లో భారీ మార్పులు

- 5 కొత్త కేటగిరీలు.. అక్టోబర్ 1 నుంచి రూ.200 ఛార్జీ!
- ఎన్‌పీఎస్ పథకాలకు కొత్త వర్గీకరణ విధానం
- ఈక్విటీ ఆధారంగా ఐదు కేటగిరీలు
- అక్టోబర్ 1 నుంచి రూ.200 చేరిక ఛార్జీ
- రూ.50 చొప్పున నాలుగు విడతల్లో వసూలు

థాజండ్‌వాలా

- వెయ్యి కౌంట్ దాటిన రేవంత్!
- గాంధీభవన్‌లో సంబురం..
- అపోజిషన్‌లో గరంగరం
- తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుంది.
- కాంగ్రెస్ సంబరాలు నిర్వహిస్తుండగా, బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర విమర్శలు చేస్తున్నాయి.
- ఆరు గ్యారంటీలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలపై అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం మొదలైంది.

హైదరాబాద్

రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా పవర్‌ఫుల్ ట్రంప్‌కార్డ్ చేతిలో ఉంది. రాష్ట్రం విడిపోయేటప్పుడు పవర్లో ఉన్న పార్టీగా మరో మేజర్ ఎడ్వాంటేజ్ కూడా ఉంది. కానీ, కొత్త రాష్ట్రంగా ఏర్పడ్డ తర్వాత రెండుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి.. అపోజిషన్‌కే పరిమితమైంది. అందుకే, థర్డ్ టైమ్ జరిగిన పోరులో జనామోదం పొంది థంపింగ్ విక్టరీ కొట్టి, ఆ కిక్కును ఫుల్‌టుఫుల్ ఎంజాయ్ చేసింది తెలంగాణలో హస్తం పార్టీ. అందుకే, రేవంత్ పాలనకు వందరోజులు పూర్తయినప్పుడు, ఏడాది కంప్లీట్ అనప్పుడు పెద్దసైజు జాతరలా ఘనంగా జరిగాయి సెలబ్రేషన్స్. విమర్శలొచ్చినా వెనక్కు చూడకుండా ముందుకే ఉరికారు సీఎం రేవంత్‌రెడ్డి. కట్‌చేస్తే, ఇప్పుడు వెయ్యిరోజుల మైల్‌స్టోన్‌ని టచ్ చేశారు. - మిగతా 7లో

‘శుద్ధీకరణ’ పేరుతో సామాజిక అవమానం

- ప్రశ్నిస్తే ఎఫ్ఐఆర్‌లతో రాజకీయ ప్రతీకారం
- ఖర్గే నిలిచిన వేదికను ‘శుద్ధి’ చేయడం దళిత ఆత్మగౌరవంపై దాడి
- అంటరానితనాన్ని ప్రశ్నించిన రాహుల్‌పై కేసులా?.. ఇదెక్కడి న్యాయం?:
- ఎన్ని ఎఫ్ఐఆర్‌లు పెట్టినా సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పోరాటాన్ని ఆపలేరు
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్

దేశ రాజకీయాల్లో ప్రస్తుతం జరుగుతున్నది కేవలం కాంగ్రెస్– బీజేపీల మధ్య అధికార పోరాటం కాదని, రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వానికి సామాజిక వివక్షకు మధ్య, ప్రజాస్వామ్య ప్రశ్నకు అధికార దమనానికి మధ్య జరుగుతున్న సైద్ధాంతిక సంఘర్షణ అని తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా వ్యాఖ్యానించారు.ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన వేదికపై అనంతరం నిర్వహించిన ‘శుద్ధీకరణ’ కార్యక్రమాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశంలోని అత్యున్నత దళిత - మిగతా 7లో



విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లు ఉపసంహరణ

- కఠిన చర్యలు ఉండవు : జేపీ నడ్డా
- సీజేపీ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలకు సంబంధించిన కేసులపై కేంద్రం కీలక ప్రకటన
- దిల్లీలో నమోదైన అన్ని కేసులను వెనక్కి తీసుకుంటామని నడ్డా వెల్లడి

సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

- నీట్ పేపర్ లీకేజీ ఆందోళనకారులపై ఎఫ్ఐఆర్‌లు ఎత్తివేత..
- ఢిల్లీతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనలో పాల్గొన్నవారిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు రద్దు
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 142ను ఉపయోగించి కోర్టు ఈ నిర్ణయం
- ఆందోళనల్లో పాల్గొన్న యువత, విద్యార్థులకు భారీ ఊరట
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ ఈ తీర్పు వెల్లడి

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో ఖైరతాబాద్ అభివృద్ధి ఏది

కాంగ్రెస్ పాలనపై ఖైరతాబాద్ బి ఆర్ ఎస్
ఇంచార్జ్ మన్నే గోవర్ధన్ రెడ్డి ఫైర్
ప్రజా సమస్యలను గాలికొదిలి.. భూవివాదాలు,
సెటిల్‌మెంట్లకే ప్రాధాన్యత
చాణక్య స్ట్రాటజీస్ సర్వేలో దానం నాగేందర్ లాస్ట్ ర్యాంక్
ఖైరతాబాద్‌కు తలవంపులు తెచ్చారు..
ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉండాలి
బీఆర్ఎస్ ఖైరతాబాద్ ఇన్‌చార్జ్ మన్నే గోవర్ధన్ రెడ్డి

తెలుగు జ్యోతి సెప్టెంబర్ 1 ఖైరతాబాద్ :

ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ప్రజలకు అందుబాటులో లేకుండా ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మన్నే గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. చాణక్య స్ట్రాటజీస్ నిర్వహించిన సర్వేలో హైదరాబాద్ ఎమ్మెల్యేల పనితీరు ర్యాంకుల్లో దానం నాగేందర్ అత్యంత చివరి స్థానంలో నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే పనితీరుపై వచ్చిన ఈ ఫలితం ఖైరతాబాద్ నియోజకవర్గానికి తలవంపులు తెచ్చేలా ఉందని విమర్శించారు. మంగళవారం ఎమ్మెల్యే కాలనీలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోవర్ధన్ రెడ్డి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన ఎమ్మెల్యే.. భూదందాలు, సెటిల్‌మెంట్ల వ్యవహారాల్లో తలమునకలవుతున్నారంటూ ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో రాష్ట్రంతో పాటు ఖైరతాబాద్ నియోజకవర్గంలోనూ అభివృద్ధి కుంటుపడిందని గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో హైదరాబాద్ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తాగునీరు, విద్యుత్, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేశామని పేర్కొన్నారు.ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఖైరతాబాద్‌లో పెండింగ్ అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని ఆరోపించారు. వైఫల్యాలపై నియోజక వర్గంలో సెప్టెంబర్ 8 వరకు నిరసనలుకాంగ్రెస్ 1000 రోజుల పాలనలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు వివిధ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు మన్నే గోవర్ధన్ రెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 8 వరకు నిర్వహించే కార్యక్రమాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని, ప్రజలకు అండగా ఉంటుందని గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నరసింహ, అయూబ్, నవీన్, ముస్తాక్ మరియు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 17న సామూహిక సెలవుకు సన్నద్ధం కావాలి

సీపీఎస్ రద్దు -- పాత పెన్షన్ పునరుద్ధరణే
ఉద్యోగుల ప్రధాన డిమాండ్
జిల్లా పేరు : మేడ్చల్ మల్కాజిగిరి

తెలుగు జ్యోతి సెప్టెంబర్ 1, 2026

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా :సెప్టెంబర్ 1, 2004న పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)ను అమలు చేయడం ద్వారా రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్ సామాజిక భద్రతను ప్రశ్నార్థకంగా మార్చారని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోట మల్లికార్జున్ , ప్రధాన కార్యదర్శులు ఎం.ఏ రావూఫ్ గారు జిల్లా కోశాధికారి శివాజీ గారు. లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోట మల్లికార్జున్ గారు సీపీఎస్ అమలై 22 సంవత్సరాలు పూర్తయిన కూడా ఓపీఎస్ పునరుద్ధరించక పోవడంతో మంగళవారం జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు, నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరై, మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే తమ ఆకాంక్షను ఈ నిరసనల ద్వారా ప్రభుత్వానికి బలంగా తెలియజేశారు. అంతేకాకుండా గత ఆగస్టు 23న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా

వేలాది మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణపై తమ ఆకాంక్షను ప్రభుత్వానికి స్పష్టంగా తెలియజేశారని జిల్లా నాయకులు పేర్కొన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టో హామీని అమలు చేయాలి

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన 'సీపీఎస్ రద్దు -- పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ' హామీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

నవంబర్ 17న సామూహిక సెలవుకు సిద్ధం కావాలి

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించిన నవంబర్ 17వ తేదీని 'మేనిఫెస్టో డే'గా పాటిస్తూ, ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు

సామూహిక సెలవు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఇప్పటి నుంచే సిద్ధం కావాలని యూనియన్ జిల్లా నాయకత్వం పిలుపునిచ్చింది. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడు భాగస్వామి కావాలని వారు కోరారు. నవంబర్ 17న సామూహిక సెలవు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి ఉద్యోగుల ఐక్యతను, పాత పెన్షన్‌పై ఉన్న బలమైన ఆకాంక్షను తెలియజేయాలని పిలుపునిచ్చారు.
జిల్లా అధ్యక్షులు కోట మల్లికార్జున్ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి రావూఫ్ గారు జిల్లా కోశాధికారి శివాజీ గారు రాష్ట్ర బాధ్యులు కల్వ శ్రవణ్ కుమార్ గారు తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.

నాంపల్లి బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండించిన బీజేపీ నాయకులు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు గృహ నిర్బంధం,
నల్గొండ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
రంగారెడ్డి జిల్లా బీజేపీ కోశాధికారి అమడాపురం నరసింహ గౌడ్,
కొత్తూరు మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు అమడాపురం రణధీర్ గౌడ్
మీడియా సమావేశం

కొత్తూరు, సెప్టెంబర్ 1 (తెలుగు జ్యోతి):

నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడిన ఘటనను నిరసిస్తూ కొత్తూరులో బీజేపీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. కొత్తూరు మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు అమడాపురం రణధీర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ తీరుపై నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావును నల్గొండ జిల్లాకు వెళ్లకుండా గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రంగారెడ్డి జిల్లా బీజేపీ కోశాధికారి అమడాపురం నరసింహ గౌడ్ అన్నారు. నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి, ఆయన తల్లిని గాయపరచడం అత్యంత దుర్మార్గమైన, పిరికిపందల చర్య అని విమర్శించారు.
ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులను రాజకీయంగా ఎదుర్కోవాల్సి ఉండగా దాడులకు పాల్పడటం కాంగ్రెస్ పార్టీ అసహనానికి నిదర్శనమని అన్నారు. అలాగే బీజేపీ రాష్ట్ర కార్యాలయ గేటుకు నల్లరంగు పూయడాన్ని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో బీజేపీకి రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాదరణను చూసి

కాంగ్రెస్ పార్టీ ఓర్వలేక అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో బీజేపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టడం సాధ్యం కాదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ శ్రేణులు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తాయని అమడాపురం రణధీర్ గౌడ్ స్పష్టం చేశారు. దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, రాజకీయ కక్ష సాధింపు చర్యలకు స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజ్ చారి, పిట్టల శేఖర్ గౌడ్, శ్రీశైలమప్ప, సందీప్ సింగ్, ఉపాధ్యక్షుడు ఏనుగు విజయభాస్కర్ రెడ్డి, కార్యదర్శి శివకుమార్ నాయక్, ఏనుగు రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నరసింహులు పదవీ విరమణ కార్యక్రమంలో మెరిసిపోయిన మహ్మద్ దావుద్.

ధారూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ధారూర్ నివాసి, చాకలి నరసింహులు పదవీ విరమణ నరసింహులును శాలువాతో సన్మానించి, పదవీ విరమణ అనంతరం సన్మాన కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్, టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ దావుద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఆరోగ్యశాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన నరసింహుల సేవలను ఆయన అభినందించారు.

బీజేపీ కార్యాలయంపై దాడి దుర్మార్గం కాంగ్రెస్ మొదలుపెట్టింది.. బీజేపీ పార్టీ సీనియర్ నాయకుడు. పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

షాద్‌నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 1 తెలుగు జ్యోతి

బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని బీజేపీ షాద్‌నగర్ ఇన్‌చార్జ్ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే కాంగ్రెస్ దాడులకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు.నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై దాడి చేయడం కూడా అత్యంత హేయమైన చర్య అని అన్నారు. రాజకీయ విభేదాలు ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించుకోవాలని, నాయకుల ఇళ్లపై, పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ మొదలుపెట్టింది.. బీజేపీ ముగిస్తుంది" అని విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు. దాడులకు పాల్పడిన వారిని గుర్తించి, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చిన్నారి పాప అన్వి మిస్సింగ్

నిజాంపేట్ తెలుగు జ్యోతి

ప్రతినిధి సెప్టెంబర్ 1

నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ జూడియో దగ్గర మధ్యాహ్నము మూడున్నర గంటలకు 6సంవత్సరాల అన్వి అను చిన్నారి తప్పిపోయింది .ఈ అమ్మాయికి తెలుగు రాదు కన్నడ, హిందీ ,మరాఠీ ఈ మూడు భాషలు వస్తాయని ఆచూకీ తెలిసినవారు బాచుపల్లి పోలీస్ స్టేషన్ కు 112 నెంబర్ కు ఫోన్ చేసి తెలుపవలసిందిగా కోరుచున్నాము లేదా వారి తల్లిదండ్రుల నంబర్ . 8197802648. 8712680365 ఈ నెంబర్లకు ఫోను చేసి తెలుపవలెనని కోరారు. పాప తప్పిపోయిన సమయం నుండి తల్లిదండ్రులు ఎంతో రోదనతో బాధపడుతున్నారు.కనుక ఆ అమ్మాయి ఎవరికైనా కనపడితే పై నంబర్లకు నెంబర్ కు ఫోన్ చేసి చెప్పవలసిందిగా కోరుచున్నాము. చిన్నారి అన్వి మిస్సింగ్ విషయాన్ని బాచుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని చిన్నారిని వెతుకుటకు తప్పనిసరిగా మేము అమ్మాయి ఆచూకీ తెలుసుకుంతామని బాచుపల్లి ఎస్ హెచ్ ఓ. డి. కె నాయుడు తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు క్యాజువల్, పండుగ సెలవులు అమలు చేయాలి కమిషనర్ సాహితీ రెడ్డి వినతి పత్రం

షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 1 (తెలుగు జ్యోతి):

మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న శానిటేషన్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు క్యాజువల్, పండుగ సెలవులను అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కొత్తూరు మున్సిపల్ కమిషనర్ సాహితీ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికులకు సంవత్సరానికి 15 క్యాజువల్ సెలవులు, 8 పండుగ సెలవులు, వారానికి ఒక వారాంతపు సెలవును వేతనంతో సహా తప్పనిసరిగా అమలు చేయాలని సీడీఎంఏ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ మేరకు ఆగస్టు 17, 2026న సర్క్యులర్ జారీ చేసినట్లు పేర్కొన్నారు.సీడీఎంఏ జారీ చేసిన సర్క్యులర్‌ను కొత్తూరు మున్సిపాలిటీలో శానిటేషన్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విభాగాల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి అమలు చేయాలని ఆయన కోరారు.కమిషనర్ సాహితీ రెడ్డి స్పందిస్తూ సీడీఎంఏ కమిషనర్ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం కార్మికులకు సెలవుల విధానాన్ని తప్పనిసరిగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు టంగుటూరి నరసింహారెడ్డి, మున్సిపల్ సంఘం కొత్తూరు అధ్యక్షులు జంగయ్య, ప్రధాన కార్యదర్శి సంజీవ, రోజా, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకు జాతీయ గౌరవం

బండోనిగూడ సర్పంచ్ జెట్టా కుమార్‌కు
'భారతీయ స్ఫూర్తి సేవా రత్న' జాతీయ పురస్కారం

నందిగామ, సెప్టెంబర్ 1 (తెలుగు జ్యోతి):

ప్రజాసేవ, గ్రామీణాభివృద్ధి, విద్య, యువత, సామాజిక చైతన్యం, సాంస్కృతిక రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం బండోనిగూడ సర్పంచ్ జెట్టా కుమార్‌కు ప్రతిష్టాత్మక 'భారతీయ స్ఫూర్తి సేవా రత్న' జాతీయ పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.

ప్రజాసేవకు గుర్తింపుగా పురస్కారం

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడటం, యువతను సామాజిక సేవ వైపు ప్రోత్సహించడం, విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలకు అండగా నిలవడం వంటి సేవా కార్యక్రమాలను గుర్తించి జెట్టా కుమార్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు స్ఫూర్తి ఎన్జీవో నిర్వాహకులు తెలిపారు.

సేవా స్ఫూర్తికి మరో గౌరవం

జెట్టా కుమార్ ప్రజలతో మమేకమై పనిచేస్తూ పలు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. గ్రామీణాభివృద్ధి, విద్యార్థుల ప్రోత్సాహం, యువతలో నాయకత్వ లక్షణాల పెంపు, సామాజిక అవగాహన కార్యక్రమాల్లో ఆయన చూపుతున్న చొరవకు ఇప్పటికే పలు ప్రశంసలు, అవార్డులు లభించాయి. "సమాజానికి మనం ఏమిచ్చామన్నదే మన జీవితానికి అసలైన అర్థం" అనే భావనతో ఆయన ప్రజాసేవ కొనసాగిస్తున్నారు.

ప్రజాసేవే పరమావధిగా

పురస్కారం అందుకున్న సందర్భంగా జెట్టా కుమార్ మాట్లాడుతూ, ఈ గౌరవాన్ని తన వ్యక్తిగత విజయంగా కాకుండా తనతో కలిసి ప్రజాసేవలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానన్నారు. ప్రజల ఆశీస్సులు, అభిమానమే తనకు అతిపెద్ద బలమని తెలిపారు.ఈ పురస్కారం మరింత బాధ్యతతో ముందుకు సాగాలనే స్ఫూర్తినిచ్చిందని, ప్రజల కోసం చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే ప్రతి కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని జెట్టా కుమార్ పేర్కొన్నారు.

పలువురి హర్షం

జెట్టా కుమార్‌కు 'భారతీయ స్ఫూర్తి సేవా రత్న' జాతీయ పురస్కారం లభించడంపై ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ప్రముఖులు, కుటుంబ సభ్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో స్ఫూర్తి ఎన్జీవో వ్యవస్థాపకులు డాక్టర్ ఆకుల రమేష్, స్ఫూర్తి సర్వీసెస్ ప్రధాన సలహాదారు డాక్టర్ గూడూరి చిన్నారెడ్డి, నిజాం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కుంట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవకు సత్కారం.. స్ఫూర్తికి సన్మానం

జెట్టా కుమార్‌కు లభించిన జాతీయ పురస్కారం ఆయన సేవా ప్రస్థానంలో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ప్రజాసేవ పట్ల ఆయనకున్న అంకితభావం, సేవా సంకల్పానికి ఈ పురస్కారం ప్రతీకగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.

సికింద్రాబాద్ న్యూ క్లబ్ నూతన కమిటీకి ఎమ్మెల్యే శ్రీగణేష్ గారి అభినందనలు

తెలుగు జ్యోతి సెప్టెంబర్ 1 సికింద్రాబాద్:

సికింద్రాబాద్ న్యూ క్లబ్ నూతన అధ్యక్షుడు సోముల ప్రకాష్ రావు, కమిటీ సభ్యులు కిరణ్ కుమార్, వినయ్ కుమార్ తదితరులు పికెట్‌లోని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే శ్రీగణేష్ హృదయపూ ర్వకంగా అభినందించి, న్యూ క్లబ్ మరింత అభివృద్ధి చెందాలని, సభ్యుల సంక్షేమంతో పాటు సామాజిక, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.న్యూ క్లబ్ అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు హామీ ఇచ్చారు

వెంకమ్మగూడలో డ్రైనేజీ పనుల పరిశీలన గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్

షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 1 (తెలుగు జ్యోతి):

నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో కొనసాగుతున్న డ్రైనేజీ పనులను గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిపై అధికారులను, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్డె యాదయ్య, వార్డు సభ్యులు తీగపూర్ సునీత రాజు, గొర్లపల్లి స్వప్న విజయ్ కుమార్, గుండాల మనీలా రవి, మాజీ వార్డు సభ్యుడు వడ్డె శ్రీను, గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షుడు కుమ్మరి సమూలయ్య, గుండాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ మహిళలకు
రూ.50 వేల ఆర్థిక చేయూత

ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం
కింద కూకట్ పల్లి నియోజకవర్గ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను
పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యం
మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 01 (తెలుగు జ్యోతి) :

మైనారిటీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం కింద కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన అర్హులైన మహిళలకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందింది. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ ఆర్థిక సహాయంతో మైనారిటీ మహిళలు చిన్నతరహా వ్యాపారాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఏర్పడుతుందని అధికారులు పేర్కొన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవడంతో పాటు మహిళలు స్వతంత్రంగా ఆదాయం పొందేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు.

బండి రమేష్ ప్రత్యేక చొరవ

కూకట్ పల్లి నియోజకవర్గంలోని మైనారిటీ మహిళలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కల్పించడంలోకూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అర్హులైన మహిళలను గుర్తించడం, వారికి పథకం వివరాలను తెలియజేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకం ద్వారా లబ్ధి చేకూరేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేయడంలో ఆయన కృషి చేశారు. మైనారిటీ మహిళలకు ఆర్థికంగా అండగా నిలవడం ద్వారా వారి కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను పెంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రూ.50 వేల ఆర్థిక సహాయం అందుకోవడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తమకు ఆర్థికంగా అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, పథకం ద్వారా ప్రయోజనం అందేలా కృషి చేసిన బండి రమేష్ కి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, వాజిద్ భాష, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

హైదరాబాద్/అమరావతి నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ ఢిల్లీతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనలో పాల్గొన్నవారిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను సుప్రీంకోర్టు రద్దు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142ను ఉపయోగించి కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ఆందోళనల్లో పాల్గొన్న యువత, విద్యార్థులకు భారీ ఊరట లభించినట్లైంది. ఈ మేరకు సుప్రీంకోర్టు మంగళవారం నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ ఈ తీర్పు వెల్లడించింది. ఢిల్లీ, అసోం, పశ్చిమ బెంగాల్, బిహార్ సహా వివిధ రాష్ట్రాల్లో ఆందోళనలపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను కోర్టు కొట్టివేసింది. ఢిల్లీ పరిధిలో జంతర్‌మంతర్ వద్ద జూలై 20-25 వరకు జరిగిన నిరసనలపై 13 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అయితే, ఈ ఆందోళనల్లో పాల్గొన్న వారిపై ఎలాంటి కేసులు ఉండవు. కానీ, ఈ నిర్ణయం అందరికీ వర్తించదు. గతంలో క్రిమినల్ కేసులు ఉన్నవారిపై మాత్రం ఎఫ్ఐఆర్‌లు కొనసాగుతాయి.

ఇందిరమ్మరాజ్యం ప్రగతిపథంలో వెయ్యి రోజులు విజయవంతంగా పూర్తి చేసుకుంది

తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తవుతున్న శుభవేళ రాష్ట్రంలో ఒక కీలక మైలురాయి ఆవిష్కృతమైంది

పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి, సెప్టెంబర్ 01 (తెలుగు జ్యోతి) :

తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు వెయ్యి రోజుల సుపరిపాలనను పూర్తి చేస్తుందని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఈ సందర్భంగా గాంధీభవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం పాలనతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసుకుంటున్న వెయ్యి రోజులు కేవలం పాలనా ఒక మైలురాయి మాత్రమే కాదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు, సంక్షేమ కార్యక్రమాల విస్తరణ, రైతులు, మహిళలు, యువత, బడుగు బలహీన వర్గాల పేదలపై ప్రత్యేక దృష్టితో పాటు మౌలిక వసతులు, పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యతిచ్చిన కాలంగా వెయ్యి రోజుల పాలనను చూడవచ్చు అని అన్నారు. 2023 డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన, సంక్షేమం, వ్యవసాయం, ఉపాధి, మహిళా సాధికారత, విద్య, వైద్యం, అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశ్రామికాభివృద్ధి రంగాలకు ప్రాధాన్యతిస్తూ 'తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యంగా రాష్ట్రం దూసుకుపోతోంది. ఇచ్చిన హామీలు అమలుచేస్తూ సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమతూకంగా ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, అమలుచేస్తున్న పథకాలతో ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారని స్పష్టమవుతోందని, రాష్ట్రం ఏర్పడేనాటికి మిగులు బడ్జెట్లా ఉన్న తెలంగాణ తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో అప్పుల మయంగా మారి ఆర్థికంగా పలు సవాళ్లు ఎదురవుతున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యతిచ్చింది అన్నారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతిస్తూ మహా లక్ష్మి పథకంలో భాగంగా సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా 2023 డిసెంబర్ 9వ తేదీన మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించి 30 నెలల్లో ప్రభుత్వం రూ.11 వేల కోట్ల మేర ఖర్చు చేయడంతో స్త్రీలకు ప్రత్యక్ష ఆర్థిక ప్రయోజనం కలిగింది. అంతేకాక, మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం రూ.27 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందించింది. మహిళా సంఘాల ఆధ్వర్యంలో బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక కార్యకలాపాల్లో భాగస్వాములుగా తీర్చిదిద్దింది. 70 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 4.5 లక్షల కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేసింది. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థికభారాన్ని తగ్గించేందుకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడంతోపాటు రూ.500కే ఎల్పీజీ సిలిండర్ పంపిణీ చేస్తోంది అన్నారు. దీర్ఘకాలంగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేదల ఆశలను నెర వేర్చే దిశగా ప్రభుత్వం 16.32 లక్షల కొత్త కార్డులు జారీ చేయడంతో రాష్ట్రంలో 1.06 కోట్ల ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మందికి ప్రయోజనం చేకూరుతోంది.పేదల ఆహార భద్రతను మరింత బలోపేతం చేసే చర్యల్లో భాగంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉచితంగా సన్నబియ్యం అందించే కార్యక్రమాన్ని చేపట్టడం చారిత్రాత్మకం అని అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో తమ ఆకాంక్షలు నెరవేరుతాయని ఆశించి భంగపడ్డ తెలంగాణ యువతలో విశ్వాసం కలిగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం70 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేసిందన్నారు. విద్యార్థుల పోషకాహారంపై దృష్టి పెడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో అల్పాహారం ప్రారంభించింది. రాష్ట్రంలో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టి ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి నడుం బిగించింది. భారీ పెట్టుబడులు,

పరిశ్రమలు, ఉపాధి అవకాశాల రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ తో ముందుకుసాగుతూ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకుంది. గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆకర్షించడంతోపాటు తెలంగాణను ప్రపంచ స్థాయి పారిశ్రామిక, సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. కేంద్రం వివక్ష ధోరణి ప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ వ్యవహరించడం దురదృష్టకరం. రెండు దఫాల పదేండ్ల కేసీఆర్ పాలనలో సాధించని అభివృద్ధి వెయ్యి రోజుల రేవంత్ రెడ్డి పాలనలో పూర్త వడంతో ఇక ప్రజలు తమను ఆదరించరనే అసహనం బీఆర్ఎస్ లో నెలకొంది అని, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ తెలం గాణపై వివక్ష చూపించడం దురదృష్టకరం. రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన నిధులు, ప్రాజెక్టులు, విభజన హామీలను తొక్కిపెట్టకుండా కేంద్రం నుంచి రాష్ట్రానికి సహాయ సహకారాలందితే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి మరింత వేగవంతంగా అభివృద్ధి చెందుతుంది. ప్రతిప క్షాలు ఎన్ని అవాస్తవాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ ప్రభు త్వానికి రోజు రోజుకూ ప్రజాదరణ పెరుగుతుండడంతో తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడమే కాకుండా, రాహుల్ గాంధీ దేశ ప్రధాన మంత్రి కావడం కూడా ఖాయం అని అన్నారు.

కూకట్ పల్లి ఎమ్మెల్యే పాదయాత్రను అడ్డుకోండి

పది సంవత్సరాల కాలంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్లు బాలానగర్ డివిజన్ కు ప్రాతినిధ్యం

ఓల్డ్ విలేజ్ లోని వెటర్నరీ, లైబ్రరీ ఉన్న పాత భవనాన్ని నిర్మించలేకపోయారని తీవ్ర విమర్శ

కాంగ్రెస్ నేత మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పిలుపు

బాలానగర్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి) :

నేటి నుండి కూకట్ పల్లి నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ప్రజలు అడ్డుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పిలుపు నిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే భూములను 22ఎ నిషేధిత జాబితాలో పెట్టడం జరిగిందని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై నిందలు వేయడం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు సరికాదని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన పాపమే నేడు అమాయక ప్రజలు తీవ్రంగా బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కేవలం మాటలకే పరిమితం అయ్యారని, ఆయన చేసిన అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని పేర్కొన్నారు. పాదయాత్ర పేరుతో బస్తీల్లో ఎంత తిరిగినా ఇప్పుడు ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చెప్పుకోవడమే తప్ప చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్ లో సాయినగర్, వినాయకనగర్ ప్రాంతాల్లోని నాలాకు రిటైనింగ్ వాల్ ఇప్పటి వరకు నిర్మించక పోవడం విడ్డూరం అని పేర్కొన్నారు. రెండు సార్లు బాలానగర్ డివిజన్ కు బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ప్రాతినిధ్యం వహించారు కానీ ఆ కాలంలో అంటే 10 సంవత్సరాలు బాలానగర్ ఓల్డ్ విలేజ్ లోని వెటర్నరీ, లైబ్రరీ ఉన్న పాత భవనాన్ని నిర్మించలేకపోయారని తీవ్రంగా విమర్శించారు.

ఎస్ఐఆర్లో భాగంగా ఓటర్లకు నోటీసుల పంపిణీ.. పర్యవేక్షించిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

కూకట్పల్లి, సెప్టెంబర్ 01 (తెలుగు జ్యోతి) :

కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు నోటీసుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. కూకట్పల్లి, ప్రశాంత్నగర్ డివిజన్లలో చేపట్టిన నోటీసుల పంపిణీ కార్యక్రమాన్ని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు (జీ.వీ.ఆర్.) పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు అందజేస్తున్న నోటీసుల పంపిణీ తీరును పరిశీలించి, కార్యక్రమం సజావుగా జరిగేలా నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఓటర్లు తమకు అందిన నోటీసులను పరిశీలించి, అవసరమైన వివరాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణకు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని జీ.వీ.ఆర్. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి డివిజన్ అధ్యక్షులు కావేటి నాగార్జున, ప్రశాంత్నగర్ డివిజన్ అధ్యక్షులు చందర్రావు, ఫాల్గుణరావు, మేకల సుదర్శన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గాజులరామారంలో ఘనంగా కోటి దీపోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

నవంబర్ 12 నుంచి 20 వరకు శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో మహా కోటి దీపోత్సవం

తెలుగు జ్యోతి న్యూస్ గాజులరామారం: సెప్టెంబర్ 1

గాజులరామారంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. శ్రీ శ్రీ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో నిర్వహించనున్న 2026 కార్తీక మాస కోటి దీపోత్సవ కార్యక్రమం పోస్టర్ను ఘనంగా ఆవిష్కరించారు. శ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయంలో గ్రామపెద్దలు, ముఖ్య అతిథులు, సిద్ధిపీఠం నిర్వాహకులు, ట్రస్ట్ సభ్యుల సమక్షంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం ఫౌండర్ అండ్ చైర్మన్ తిరునగరి నరేంద్ర ఆచార్యులు నందు స్వామి, ప్రెసిడెంట్ కజ్జపు అఖిలేశ్వర శాస్త్రి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏ. మోహనాచార్యులు, ట్రెజరర్ జీవనిగే రవితేజ శర్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివశ్రీ వీరేందర్ స్వామి, జాయింట్ సెక్రటరీ చాతం లలిత్ రాజ్తో పాటు శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం నక్షత్ర వనాలయం ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఈ సందర్భంగా నిర్వాహకులు చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, సౌకర్యాలపై సమీక్షించారు.నవంబర్ 12, 2026 నుంచి నవంబర్ 20, 2026 వరకు కోటి దీపోత్సవ కార్యక్రమాలు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్తీక మాసంలో దీపారాధనకు విశిష్టమైన ప్రాధాన్యం ఉందని, ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు. గాజులరామారం పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు, ఆధ్యాత్మికాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కోటి దీపోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించారు. భక్తుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు

ఘనంగా చీకుర్తి సర్పంచ్ రమేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

శాలువాతో సన్మానం.. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన యువకులు, స్నేహితులు

తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్: సెప్టెంబర్ 1

చీకుర్తి గ్రామ సర్పంచ్ మేత్రి రమేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన యువకులు, స్నేహితులు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని సర్పంచ్ రమేష్ యాదవ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్ యాదవ్కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేయించి, పుష్పగుచ్ఛాలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గ్రామ సర్పంచ్గా రమేష్ యాదవ్ మరింత సమర్థవంతంగా పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.రమేష్ యాదవ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా శివ ముదిరాజ్తో పాటు పలువురు యువకులు, స్నేహితులు ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల సందర్భంగా రమేష్ యాదవ్ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఉత్సాహంగా కొనసాగింది. ఈ వేడుకల్లో పలువురు యువకులు, స్నేహితులు, గ్రామస్తులు పాల్గొన్నారు

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి"70" వ తిరునక్షత్రం వేడుకలు

దివంజిపేట గ్రామంలో శ్రీరామ హృదయం కలశంతో సోభాయాత్ర...

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

ఆమదాలవలస మండలం దివంజిపేట గ్రామంలో శ్రీరామ హృదయం కలశంతో సోభాయాత్ర(గ్రామ తిరువీధులు ఈరోజు నూతనముగా ప్రతిష్ట చేసినఆంజనేయ స్వామివారి ఆలయమునుండి స్వయంభువుగా వెలసిన శ్రీనరసింహ స్వామి వారి ఆలయ ప్రాంగణము వరకు గ్రామ తిరువీధులు నిర్వహించరి. మానవీయమైన విలువలు పాటించుటకు ఆదర్శవంతమైన జీవన విధానం అలవడుటకు శ్రీరామచంద్రుని ఆదర్శంగా తీసుకుని కుటుంబ గ్రామ ఔన్నత్యము కోరుకుంటూ స్నేహ సౌభ్రాతృత్వ, ఆప్యాయతలు అనురాగాలు అందరితో కలిసి మెలిసి ఉండే విధానాన్ని పెంపొందించుకొనుటకు ప్రతి గ్రామములో శ్రీరామ హృదయం కలశని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి70 వ తిరునక్షత్రం సందర్భముగా శ్రీకాకుళం వికాస తరంగిణి శాఖ వారి తరఫున కార్యక్రమాలు నిర్వహించబడుతున్నారు. పై కార్యక్రమంలో అంబళ్ల గోవిందరావు అంబళ్ల కోటేశ్వరరావు, జోగి శ్రీనివాసరావు, జొగి మన్మధరావు, జోగి వేంకట రమణ గ్రామ భజన భక్తులుతదితరులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

నరసన్నపేట నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ (బి ఎల్ ఎ-1) పోకతోట సింహాచలం సమక్షంలో "వైసీపీ నాయకుల చేరిక"

నరసన్నపేటలో బీజేపీకి పెరుగుతున్న ఆదరణ

తెలుగు జ్యోతి న్యూస్ నరసన్నపేట:

నరసన్నపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి రోజురోజుకూ ప్రజాదరణ పెరుగుతోంది. బీజేపీ సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు వైసీపీ నాయకులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. నరసన్నపేట నియోజకవర్గ బీజేపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కొత్తరేవు పంచాయతీ అజ్జాల అచ్యుతరావు , నరసన్నపేటకు చెందిన సురేష్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నరసన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ (ధీూూా-1) పోకతోట సింహాచలం సమక్షంలో బీజేపీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పోకతోట సింహాచలం గారు నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు సాదర స్వాగతం పలికి, పార్టీ బలోపేతానికి

ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి, సుపరిపాలనే బీజేపీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.
నరసన్నపేట నియోజకవర్గంలో బీజేపీకి పెరుగుతున్న ఆదరణకు ఈ చేరికలు నిదర్శనమని, రానున్న రోజుల్లో మరింత మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని పోకతోట సింహాచలం పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఆ అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా బీజేపీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నరసన్నపేట మండల ఇంచార్జ్ కె.రామారావు, పోలాకి పూర్వ మండల అధ్యక్షులు ఎస్ కృష్ణారావు, నాయకులు, డి .దానయ్య, దామోదర్ , రామారావు కార్యకర్తలు పాల్గొని నూతనంగా పార్టీలో చేరిన వారికి అభినందనలు తెలిపారు.

ఓటు వేయకపోయినా పర్లేదు.. ఆఫీసుల చుట్టూ తిరగాలా

ఎస్ఐఆర్ నోటీసులతో ప్రజలకు తప్పని తిప్పలు

తెలుగుజ్యోతి

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 01:

ఎస్ఐఆర్ నోటీసుల పేరుతో ప్రజలను మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిప్పిస్తున్నారంటూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఎల్ఓలు నోటీసులు ఇచ్చినా, వాటికి ఏయే డాక్యుమెంట్లు జత చేయాలనే విషయంలో మాత్రం సరైన సమాచారం ఇవ్వడం లేదని వాపోతున్నారు. ఒక్క అధికారిక పత్రం సమర్పిస్తే సరిపోతుందా? పదో తరగతి మెమో తప్పనిసరా ఇతర ఏయే పత్రాలు అవసరమవుతాయి అనే విషయాలపై స్పష్టత లేక ప్రజలు ఒకే పని కోసం పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని మండిపడుతున్నారు.ముఖ్యంగా వృద్ధులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. ఉద్యోగులు సెలవులు పెట్టుకుని, విద్యార్థులు తరగతులకు దూరమై కార్యాలయాలకు వచ్చినా పని పూర్తికాకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటరు అక్కడే ఉన్నారా లేదా అన్నది ప్రత్యక్షంగా పరిశీలించి, అవసరమైన వివరాలను

యాప్‌లో నమోదు చేస్తే ప్రజలకు ఇంత ఇబ్బంది ఉండదని పలువురు సూచిస్తున్నారు. అవసరమైన పత్రాలపై ముందుగానే స్పష్టమైన సమాచారం ఇస్తే ఒక్కసారే కార్యాలయానికి వచ్చి పని పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందని అంటున్నారు.వృద్ధులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పడం మానుకోవాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత సులభతరం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "ఓటు వేయకపోయినా పర్వాలేదు.. కానీ ఓటు హక్కు కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ పదిసార్లు తిరగాల్సిన పరిస్థితి ఎందుకు" అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ఎస్ఐఆర్ ప్రక్రియలో నెలకొన్న అయోమయానికి తెరదించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎస్ఐఆర్-2026పై సర్వపక్ష సమావేశం

ఈఆర్వో నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఆధ్వర్యంలో సమీక్ష

ఓటర్ల జాబితాలో తప్పులకు తావులేకుండా చర్యలు

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఆగష్టు 1:

శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్-2026ను పారదర్శకంగా, ఎలాంటి తప్పులకు తావులేకుండా పూర్తి చేయడమే లక్ష్యంగా ఈఆర్వో, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మలేంపాటి, ఐఏఎస్ ఆధ్వర్యంలో సర్వపక్ష రాజకీయ పార్టీల ప్రతినిధులతో ముఖ్యమైన సమీక్షా సమావేశం నిర్వహించారు.జోనల్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సూపరింటెండెంట్లు, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ్ అమిత్ మలేంపాటి మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా

పారదర్శకంగా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, చిరునామా మార్పులు, మరణించిన లేదా వలస వెళ్లిన ఓటర్ల గుర్తింపు ప్రక్రియలో రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. క్షేత్రస్థాయిలో అందుతున్న ఫారాల డిజిటలైజేషన్, పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.అలాగే బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సమగ్రంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నివేదికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన పలు సందేహాలు, ఫిర్యాదులను పరిశీలించిన ఈఆర్వో, వాటి పరిష్కారానికి సంబంధిత ఏఈఆర్వోలకు దిశానిర్దేశం చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియలో ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములు కావాలని నారాయణ్ అమిత్ మలేంపాటి పిలుపునిచ్చారు.

వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం"

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ

పెద్ద సంఖ్యలో పాల్గొనాలి: మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్

షాద్‌నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 1తెలుగు జ్యోతి

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట వైఎస్సార్ విగ్రహావిష్కరణ, వర్ధంతి కార్యక్రమాలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. భాగస్వామ్యమే కార్యక్రమానికి విజయబలం" అని ఎం. శివశంకర్ గౌడ్ తెలిపారు.

కాంగ్రెస్ పాలన విఫలం

ధర్నాను విజయవంతం చేయాలి: మామిళ్ల సంతోష్ విఠల్, విఠల్ ముదిరాజ్

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్

షాద్‌నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 1 (తెలుగు జ్యోతి):

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్ అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ సెప్టెంబర్ 2న షాద్‌నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.
ఈ ధర్నాకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని చేగుర్ మాజీ సర్పంచ్ మామిళ్ల సంతోష్ విఠల్, మామిళ్ల విఠల్ ముదిరాజ్ కోరారు.

ఫతేనగర్ ఫ్లైఓవర్‌కు అత్యవసర మరమ్మతులు చేపట్టాలి

పెండింగ్‌లో ఉన్న పెన్షన్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్రాంతి ముదిరాజ్

బాలానగర్, సెప్టెంబర్ 01 (తెలుగు జ్యోతి) :

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి జోన్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ ధాకు నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈమేరకు ప్రధానంగా ఫతేనగర్ ఫ్లైఓవర్‌పై అత్యవసర రోడ్డు మరమ్మతు పనులను చేపట్టాలని, అలాగే ఫతేనగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పెన్షన్ దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ఆమోదించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఫ్లైఓవర్‌పై రహదారి పరిస్థితి కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మరమ్మతులను ఆలస్యం చేయకుండా చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సమర్పించిన వినతిపత్రంపై డిప్యూటీ కమిషనర్ ధాకు నాయక్ సానుకూలంగా స్పందించారు. ఫతేనగర్ ఫ్లైఓవర్ మరమ్మతు పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న పెన్షన్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె. క్రాంతి ముదిరాజ్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ సమన్వయకర్త కె. రాజు ముదిరాజ్, ఏఎంసీ డైరెక్టర్ మద్దూరి రాము, ఐజాజ్, యువజన కాంగ్రెస్ నాయకుడు ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని కాంగ్రెస్ డివిజన్ నాయకులు తెలిపారు.

వికారాబాద్ అభివృద్ధిపై ప్రజల ప్రశ్నలు.. నిధులు ఎక్కడ పనులు ఎక్కడ

వికారాబాద్ జిల్లా అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని ప్రజల డిమాండ్

వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి

తెలుగు జ్యోతి న్యూస్,,,

వికారాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోలిస్తే వికారాబాద్ జిల్లా ఇంకా ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని ప్రజల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం వికారాబాద్ జిల్లాలోనే ఉండగా, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా వికారాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.జిల్లాలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, రహదారులు, సాగునీరు, విద్య, వైద్య రంగాల్లో మరింత అభివృద్ధి అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. జిల్లాకు పెట్టుబడులు తీసుకురావడంతో పాటు ప్రభుత్వం ప్రకటిస్తున్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని కోరుతున్నారు.ఇటీవల వికారాబాద్ జిల్లాలో రహదారుల అభివృద్ధికి రూ.900 కోట్ల నిధులు కేటాయించినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రకటించారు. అదేవిధంగా కొడంగల్ ప్రాంతాన్ని విద్య, పరిశ్రమల హబ్‌గా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో, ఈ కార్యక్రమాల ప్రయోజనాలు జిల్లా మొత్తం ప్రజలకు అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు."వికారాబాద్ జిల్లాకు ఇప్పటివరకు ఎన్ని వందల కోట్ల నిధులు కేటాయించారు ఎన్ని పనులు పూర్తయ్యాయి జిల్లాకు కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు ఎప్పుడు వస్తాయి" అంటూ జిల్లా ప్రజలు ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తున్నారు.ముఖ్యమంత్రి సొంత జిల్లాగా, శాసనసభ స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాగా వికారాబాద్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసి జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలపాలని ప్రజలు కోరుతున్నారు

నరసింహులు పదవీ విరమణ కార్యక్రమంలో మెరిసిపోయిన మహ్మద్ దావుద్.

ధారూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ధారూర్ నివాసి, చాకలి నరసింహులు పదవీ విరమణ నరసింహులును శాలువాతో సన్మానించి, పదవీ విరమణ అనంతరం సన్మాన కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్, టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ దావుద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఆరోగ్యశాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన నరసింహుల సేవలను ఆయన అభినందించారు.

గంటా శివారెడ్డికి అభిమానులు, శ్రేయోభిలాషుల జన్మదిన శుభాకాంక్షలు

ప్రజా సేవలో ముందుంటూ.. మంచి ది
నాయకుడిగా ఎదగాలని ఆకాంక్ష
ఇవిగో పెద్ద తెలుగు దినపత్రిక శైలిలో,
అభిమానుల ఆదరణను హైలైట్ చేసే 5 పవర్‌ఫుల్ హెడ్డింగ్‌లు:
ప్రజల మనిషి గంటా శివారెడ్డి.. అభిమానుల
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
ప్రజా సేవే లక్ష్యంగా.. గంటా శివారెడ్డి
నాయకత్వానికి అభిమానుల నీరాజనం
కష్టాల్లో అండగా.. సుఖాల్లో తోడుగా..
గంటా శివారెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ
రాబోయే తరానికి ఆశాకిరణం..
గంటా శివారెడ్డికి అభిమానుల ఘన జన్మదిన శుభాకాంక్షలు
ప్రజల కోసం నిరంతర సేవ.. గంటా
శివారెడ్డికి శ్రేయోభిలాషుల ఆశీస్సులు

తెలుగు జ్యోతి న్యూస్ మహాదేవపురం : సెప్టెంబర్ 1

మహాదేవపురం:

మహాదేవపురం డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంటా శివారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు, శ్రేయోభిలాషులు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివారెడ్డి ప్రజా సేవలో మరింతగా ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.గంటా శివారెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, ప్రజల కష్టసుఖాల్లో తన వంతు అండగా నిలుస్తున్నారని అభిమానులు పేర్కొన్నారు. వివిధ సామాజిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలతో మమేకమవుతున్న ఆయనకు డివిజన్ పరిధిలో మంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు.ప్రజలకు ఏ సమస్య వచ్చినా తనవంతు సహాయం అందించేందుకు ముందుండే శివారెడ్డి.. ప్రజల కష్టాల్లో, సంతోషాల్లో 'నేనున్నాను' అంటూ భరోసా కల్పిస్తున్నారని శ్రేయోభిలాషులు కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ, సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తాను గురువుగా భావించే బొంగులూరి కిషోర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో గంటా శివారెడ్డి ముందుకు సాగుతున్నారని అభిమానులు తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఆయన రాబోయే తరానికి మంచి నాయకుడిగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అభిమానులు, శ్రేయోభిలాషులు మాట్లాడుతూ.. గంటా శివారెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ప్రజలకు

మరింత సేవ చేసే శక్తి, అవకాశం ఆయనకు కలగాలని కోరారు. ఆయనకు తమ తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

కాంగ్రెస్ 1000 రోజుల పాలన అస్తవ్యస్తం

హామీల అమలులో విఫలం.. ప్రజా వ్యతిరేక
విధానాలపై బీఆర్ఎస్ ధర్నా
ప్రతి ఒక్కరూ తరలివచ్చి నిరసనను విజయవంతం
చేయాలి:
కొత్తూరు తాజా మాజీ కౌన్సిలర్ మాదారం
నరసింహ గౌడ్
షాద్‌నగర్ చౌరస్తాలో బుధవారం ధర్నాకు మాజీ
ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పిలుపు

షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 1 (తెలుగు జ్యోతి):

ప్రజా పాలన పేరుతో ఆరు గ్యారెంటీలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని కొత్తూరు తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2, బుధవారం షాద్‌నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు మాదారం నరసింహ గౌడ్ తెలిపారు.ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన తెలిపారు.

బోనకల్లులో తీరిన తాగునీటి తిప్పలు: గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రెండు చేతిపంపులు ప్రారంభం!...

ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చడమే ధ్యేయం -- సర్పంచ్ బానోతు జ్యోతి కొండ, సొసైటీ ప్రతినిధి ఎర్నెస్ట్ పాల్...

బోనకల్ ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 01 తెలుగు జ్యోతి ప్రతినిధి;

బోనకల్లు గ్రామీణ ప్రాంతాల్లో వేధిస్తున్న తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా గ్రేస్ సర్వీస్ సొసైటీ ముందుకు వచ్చింది. సొసైటీ ఆధ్వర్యంలో బోనకల్లు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు చేతిపంపులను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను ముందే గుర్తించి ప్రజలకు సౌకర్యం కల్పించిన సంస్థ సేవా దృక్పథాన్ని గ్రామస్థులు నిండు మనసుతో అభినందించారు.

గ్రామంలో నీటి ఎద్దడి తగ్గించడమే మా లక్ష్యం: సర్పంచ్ బానోతు జ్యోతి కొండ...

చేతిపంపుల ప్రారంభోత్సవంలో సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ,,?గ్రామంలో నీటి కొరతను పూర్తిగా అరికట్టేందుకు గ్రామపంచాయతీ శ్రమిస్తోంది.?తాగునీటి అవసరం ఎక్కువగా ఉన్న వార్డులు, వీధుల్లో కొత్త బోర్లు, చేతిపంపుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నాం.?ప్రభుత్వ యంత్రాంగానికి తోడుగా సేవా సంస్థలు ముందుకు వచ్చి సహాయపడటం ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు.

తాగునీరు ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు: ఎర్నెస్ట్ పాల్ (గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ప్రతినిధి)....

ఎర్నెస్ట్ పాల్ మాట్లాడుతూ,,తాగునీరు అనేది ప్రతి మనిషి కనీస హక్కు. నీటి కోసం ఏ కుటుంబం అలమటించకూడదనే ఉద్దేశంతోనే గ్రామపంచాయతీ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపటాం.రాబోయే రోజుల్లోనూ నీటి ఎద్దడి ఉన్న మరిన్ని గ్రామీణ ప్రాంతాలను గుర్తించి బోర్లు, చేతిపంపులు ఏర్పాటు చేస్తాం.సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు, ప్రతినిధులుగ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ బానోతు కొండ, పాలకవర్గ సభ్యులు యార్లగడ్డ కుమారి, మరిధు శేషు, అంతోటి శ్రీను, అంతోటి సునీత, షేక్ మేరా సాహెబ్, జరుపల లావణ్య, తాలూరి జ్యోతి, ఉప్పర శీను, షేక్ నౌషిన్. గ్రేస్ సర్వీస్ సొసైటీ సభ్యులు జాను, ఎస్. నరేష్, పాస్టర్ మోహన్,బోనకల్ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు గుండపనేని సుధాకర్ రావు, గాలి దుర్గారావు,నందమూరి సత్యనారాయణ, యార్లగడ్డ రమేష్, గుగులోతు నాగేశ్వరరావు, గంగుల పుల్లయ్య, బానోత్ రాజు నాయక్, గుగులోతు స్వామి, బాధావతు గాంగు, బానోతు మురళి, బుక్య శ్రీను, బోడ యోగి శ్రీనివాస్,గోపి,బానోతు వెంకమ్మ, బోడ బదిలీ, బానోతు లక్ష్మి, గుగులోతు దూది, భుక్య ప్రణీత తదితరులు. చేతిపంపులు అందుబాటులోకి రావడంతో తమ తాగునీటి సమస్యలు చాలా వరకు తీరాయని గ్రామస్థులు, పంచాయతీ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

శాంతి నిలయంలో ఘనంగా భరత్ కుమార్ జన్మదిన వేడుకలు....

సేవా కార్యక్రమాలతో పుట్టినరోజులు జరుపుకోవడం అభినందనీయం: గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ....

బోనకల్ ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 01 తెలుగు జ్యోతి ప్రతినిధి;

బోనకల్ మండల కేంద్రంలోని శాంతి నిలయం ఆశ్రమంలో లక్ష్మీపురం గ్రామానికి చెందిన గడ్డం రమేష్ -- నాగమణి దంపతుల కుమారుడు గడ్డం భరత్ కుమార్ జన్మదిన వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తన పుట్టినరోజును పురస్కరించుకుని సమాజ సేవే ధ్యేయంగా శాంతి నిలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమవాసులకు, పలువురు నిరుపేదలకు పౌష్టికాహారాన్ని స్వయంగా వడ్డించారు.?ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడారు. జన్మదినం వంటి శుభ సందర్భాలను కేవలం హంగులు, ఆర్భాటాలకే పరిమితం చేయకుండా, ఇలా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో ఆదర్శనీయమని ప్రశంసించారు. పేదలకు, ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం వల్ల కలిగే ఆత్మసంతృప్తి వేరొక దాంట్లో దొరకదని పేర్కొన్నారు. భరత్ కుమార్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజ సేవలో నిరంతరం ముందుండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.?అనంతరం ఆశ్రమవాసులు, గ్రామ నాయకులు, మిత్రులు భరత్ కుమార్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, వార్డు సభ్యులు జె. లావణ్య, జ్యోతి, షేక్ నౌషిన్, నాయకులు, గ్రామస్థులు టైగర్, అంతోటి దిలీప్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

22 మంది ప్రాణాల్ని కాపాడిన టీ బ్రేక్ నేపాల్ వరదల్లో కొట్టుకుపోకుండా ఆపింది ఆ 10 నిమిషాలే!

ఒక కప్పు టీ కోసం తీసుకున్న 10 నిమిషాల విరామం- 22 మంది ప్రాణాల్ని కాపాడింది. కైలాస- మానస సరోవర్ యాత్ర కోసం నేపాల్ మీదుగా టిబెట్‌కు వెళ్తున్న బెంగాల్‌లోని బర్ధమాన్‌కు చెందిన యాత్రికులు నేపాల్‌లో సంభవించిన భారీ ఫ్లాష్ ఫ్లడ్ నుంచి త్రుటిలో బయటపడ్డారు. తాము టీ కోసం ఆగకపోయి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో ఊహించుకోవడానికి భయంగా ఉందని వారు చెబుతున్నారు. బర్ధమాన్‌కు చెందిన రిటైర్డ్ హెడ్‌మాస్టర్ కళ్యాణ్ తా, వ్యాపారి బిప్లవ్ హజ్రా సహా 22 మంది బృందంగా కైలాస- మానస సరోవర్ యాత్రకు బయలుదేరారు. ఆగస్ట్ 22న వారు కాఠ్‌మాండూకు చేరుకున్నారు. చైనా వీసాల కోసం ఎదురుచూస్తూ 2 రోజులు గడిచాయి. చివరికి ఆగస్ట్ 25 రాత్రి సుమారు 8.30 గంటలకు వీసాలు వచ్చాయి. వీసాలు వచ్చిన వెంటనే బయలుదేరాలని సూచించడంతో ఆగస్ట్ 26న ఉదయం 6.30 గంటలకు కాఠ్‌మాండూ నుంచి చైనా సరిహద్దు దిశగా ప్రయాణం ప్రారంభించారు.

జస్ట్ 10 నిమిషాల టీ బ్రేక్- అంతలోనే దూసుకొచ్చిన వరద

సుమారు రెండున్నర గంటలు ప్రయాణించిన తర్వాత వాహనం ఒక ప్రాంతంలో ఆగింది. అందరూ కాసేపు విశ్రాంతి తీసుకొని టీ తాగారు. ఈ చిన్న విరామమే వారి జీవితాల్ని మార్చింది. టీ తాగిన తర్వాత తిరిగి వాహనంలోకి ఎక్కేందుకు సిద్ధమవుతున్న సమయంలోనే స్థానిక పోలీసులు వారిని అక్కడి నుంచి త్వరగా వెళ్లిపోవాలని హెచ్చరించారు. అప్పటికి యాత్రికులకు వరద పరిస్థితి తీవ్రత గురించి తెలియదు. అంతలోనే కొండల వైపు నుంచి భయంకరమైన శబ్ధం వినిపించింది. పైకి చూసిన వారికి తెల్లటి మేఘంలా ఏదో కొండ దిగువకు వేగంగా దూసుకొస్తున్నట్లు కనిపించింది. అయితే అది మేఘం కాదు. నీరు, మట్టి, ఇసుక, భారీ బండరాళ్లతో కూడిన ఫ్లాష్ ఫ్లడ్.

పోలీసుల హెచ్చరికలతో పరుగులు!

కళ్యాణ్ తా చెప్పిన వివరాల ప్రకారం- పోలీసులు చేతుల్లో కర్రలతో పరిగెత్తుతూ- 'పరిగెత్తండి.. ఇక్కడి నుంచి వెళ్లిపోండి.' అంటూ వారిని హెచ్చరించారు. ఆ ప్రాంతం గురించి పెద్దగా అవగాహన లేకపోయినా 22 మంది బెంగాలీ యాత్రికులు స్థానికులతో కలిసి ఎత్తైన ప్రాంతం వైపు పరుగులు తీశారు. దాదాపు 200 మీటర్ల ఎత్తుతో ఉన్న ఒక కొండ ప్రాంతంపైకి భయంభయంగానే చేరుకున్నారు. తమకు స్థానికులతో పోలిస్తే అంతగా శారీరక సామర్థ్యాలు లేకపోయినా, ఆ సమయంలో ప్రాణాలు కాపాడుకోవాలనే భయమే తమను పరిగెత్తించిందని చెప్పారు. ఎత్తయిన ప్రాంతానికి చేరుకున్న తర్వాత కూడా వారి భయం తగ్గలేదు. తమ కళ్లముందే వాహనాలు, చెట్లు, ఇళ్లు, పశువులు, మనుషులు వరద ప్రవాహంలో కొట్టుకుపోతున్న దృశ్యాల్ని చూశారు. కళ్యాణ్ ఆ అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ తాము నిజంగానే బతికే ఉన్నామా అనే నమ్మకం కూడా కొంత సేపటి వరకు కలగలేదని చెప్పారు. మరణాన్ని అంత దగ్గరగా ఎప్పుడూ చూడలేదని, సమయంలో మనిషి ప్రాణం కోసం చేసే పోరాటాన్ని ప్రత్యక్షంగా చూసినట్లు తెలిపారు. ఒక తల్లి తన బిడ్డ కోసం ఆందోళనగా వెతుకుతున్న దృశ్యం, ఒకరినొకరు పట్టుకొని ప్రాణాలు కాపాడుకునేందుకు స్థానికులు ప్రయత్నించడం వంటి ఘటనల్ని చూసినట్లు వెల్లడించారు.

ఇక ఈ ఘటన తర్వాత బిప్లవ్ హజ్రా కూడా పదేపదే ఆ పది నిమిషాల టీ బ్రేక్ గురించే ఆలోచిస్తున్నారు. వాహనంలో కూర్చున్న సమయంలో తను టాయిలెట్‌కు వెళ్లాల్సి ఉందని చెప్పానని, అప్పుడు కళ్యాణ్ దా అందరం టీ తాగుదామని సూచించారని బిప్లవ్ తెలిపారు. దీంతో సుమారు 10 నిమిషాలు అక్కడే ఆగిపోయామని చెప్పారు. తాము కాస్త ముందే బయలుదేరి ఉంటే, లేదా టీ బ్రేక్ కోసం ఆగకపోయి ఉంటే ఫ్లాష్ ఫ్లడ్ వచ్చిన సమయంలో అదే బ్రిడ్జిపై

ఉండేవారమని ఆయన చెప్పారు. తాము ఆగిన ప్రదేశం నుంచి ఆ బ్రిడ్జి కేవలం 6 లేదా 7 నిమిషాల దూరంలోనే ఉందని వివరించారు. తాము ముందుకు వెళ్లి ఉంటే రెండు బ్రిడ్జిల మధ్య చిక్కుకుపోయేవారమని, వెనుక బ్రిడ్జి కూలిపోగా, ముందున్న మరో బ్రిడ్జి కూడా వరదలో కొట్టుకుపోయిందని చెప్పుకొచ్చారు. చివరికి పరిస్థితులు కుదుటపడ్డాక ఆ 22 మంది యాత్రికులు యాత్ర రద్దు చేసుకొని తిరుగుపయనం అయ్యారు.

సామూహిక ఖననాలు

నేపాల్‌లో వరదల వినాశనం సృష్టించిన విషాదం రోజురోజుకూ మరింత భయానకంగా మారుతోంది. విపత్తు సంభవించి వారం రోజులు గడుస్తున్నా బురద, శిథిలాల కింద నుంచి మృతదేహాలు బయటపడుతూనే ఉన్నాయి. దీంతో నేపాల్ రాజధాని కాఠ్‌మాండూలోని ప్రధాన ఆస్పత్రులు, శ్మశానాలు మృతదేహాలతో నిండిపోయాయి. కొత్తగా వెలికితీస్తున్న డెడ్‌బాడీలను భద్రపరచడానికి స్థలం లేకపోవడంతో నేపాల్ ప్రభుత్వం కాఠ్‌మాండూలో సామూహిక ఖననాలు ప్రారంభించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మృతదేహాలు కుళ్లిపోయి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండటంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది.

నేరడ గ్రామంలో తీవ్ర కలకలం..కొద్ది రోజులుగా ఆచూకీ లేని 'చేవుల రమేష్'!...

మాయమైన వ్యక్తి.. కన్నీరుమున్నీరవుతున్న కుటుంబం!....
ఆచూకీ చెబితే తగిన బహుమతి: సమాచారం కోసం ప్రార్థిస్తున్న కుటుంబ సభ్యులు!...

చింతకాని ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 01 తెలుగు జ్యోతి ప్రతినిధి:

ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన చేవుల రమేష్ అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా కనిపించకుండా పోయిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఇంటి నుంచి వెళ్లిన రమేష్ ఇప్పటివరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.?రమేష్ కోసం బంధువులు, గ్రామస్తులు చుట్టుపక్కల ప్రాంతాల్లో మరియు తెలిసిన చోట్ల తీవ్రంగా గాలిస్తున్నప్పటికీ, ఇప్పటి వరకు ఆయనకు సంబంధించిన ఎలాంటి సమాచారం లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతూ ఆచూకీ కోసం ప్రజల సహాయాన్ని కోరుతున్నారు.



సమాచారం అందిస్తే తగిన బహుమతి...

చేవుల రమేష్ ఎక్కడైనా కనిపించినా, లేదా ఆయనకు సంబంధించి ఎలాంటి చిన్న సమాచారం తెలిసినా మానవతా దృక్పథంతో వెంటనే తమకు తెలియజేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆచూకీ తెలిపిన వారికి తగిన బహుమతి అందజేస్తామని ప్రకటించారు.నేరడ గ్రామం, చింతకాని మండలం, ఖమ్మం జిల్లా సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 8897078540

గమనిక: రమేష్ ఆచూకీ తెలిసిన వారు వెంటనే పై నంబర్‌కు సమాచారం అందించి, ఒక కుటుంబానికి అండగా నిలవాలని గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

బీజేపీ నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం

-మొదటిపేజీ తరువాయి

నిర్బంధంలో ఉంచడం అత్యంత శోచనీయమని అన్నారు. కేవలం బాధితులను పరామర్శించడానికి వెళ్లినందుకే బీజేపీ నాయకులను గృహ నిర్బంధంలో ఉంచాలా? వారిని ప్రజలను కలవకుండా అడ్డుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ప్రశ్నలకు సమాధానం చెప్పుకుండా, ప్రశ్నలు అడిగిన వారినే అరెస్టు చేస్తున్నారు, ప్రజల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, ప్రతిపక్షాల గొంతును అణచివేయడానికి పోలీసులను వాడుకుంటున్నారని మండిపడ్డారు. నల్గొండలో బీజేపీ జిల్లా అధ్యక్షుడి నివాసంపై దాడి జరిగినప్పుడు, బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడిలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నప్పుడు, బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని కిషన్ రెడ్డి అన్నారు. బాధితులను పరామర్శించడానికి వెళ్లిన బీజేపీ నాయకులను అరెస్టు చేస్తూ, దాడులు చేసిన వారిని స్వేచ్ఛగా వదిలేయడం ఏం న్యాయమని విమర్శించారు.

తెలంగాణ ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులు. దాడులు ఎవరు చేశారో, బాధితులు ఎవరో, అధికారాన్ని ఎవరు దుర్వినియోగం చేస్తున్నారో వారికి బాగా తెలుసని, తెలంగాణ తన చరిత్రలో ఎన్నో ప్రజా ఉద్యమాలకు సాక్ష్యంగా నిలిచిందని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ప్రజల హక్కుల కోసం నిలబడిన ఈ గడ్డపై అక్రమ అరెస్టుల ద్వారా ప్రశ్నించే గొంతులను అణచివేయలేరని తెలిపారు. బీజేపీ నాయకులను ఎన్నిసార్లు అరెస్టు చేసినా, నిర్బంధంలో ఉంచినా, ప్రజల కోసం మా పోరాటం ఆగదని, ప్రజలకు సంబంధించిన సమస్యలను లేవనెత్తడం, అన్యాయాన్ని బహిర్గతం చేయడం, బాధితులకు అండగా నిలబడటం తమ బాధ్యత అని అన్నారు. పోలీసులను ఉపయోగించి ప్రతిపక్షాల గొంతు నొక్కేయగలమని ప్రభుత్వం భావిస్తే, అది తీవ్రంగా పొరబడుతున్నట్లే. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదు. ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణయాధికారులు ప్రజలే. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి, ప్రజల హక్కులను కాపాడటానికి, బాధితులకు అండగా నిలబడటానికి బీజేపీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని, ఎంతటి నిర్బంధం లేదా అణచివేత కూడా ప్రజల కోసం మా పోరాటాన్ని ఆపలేవు అంటూ కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

గత ఎన్నికల్లో పోలైన ఓట్ల కంటే
ఇప్పుడు తొలగించినవే ఎక్కువ!

రాష్ట్రంలో చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా రూపొందించిన ఓటర్ల తొలగింపు జాబితాలోని గణాంకాలను నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే ఆసక్తికరమైన విషయాలు వెల్లడవుతున్నాయి. హైదరాబాద్ మహానగర పరిధిలో ప్రధానంగా మలక్‌పేట, యాకుత్‌పురా నియోజకవర్గాల్లో తొలగింపునకు గుర్తించిన (అనర్హులుగా భావించిన) వ్యక్తుల సంఖ్య 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వాస్తవంగా నమోదైన ఓట్ల సంఖ్య కంటే ఎక్కువగా ఉంది. గ్రేటర్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో చివరి అసెంబ్లీ ఎన్నికల సమయంలో 21,72,111 ఓట్లు పోల్ కాగా, ముసాయిదా తొలగింపు జాబితాలో 19,41,444 మంది వ్యక్తుల పేర్లను చేర్చారు.

మలక్‌పేటలో ఇదీ పరిస్థితి

2026 జూన్ నాటికి మలక్ పేటలో మొత్తం 3,30,191 మంది ఓటర్లు ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 1,31,354 ఓట్లు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 1,35,807 ఓట్లు నమోదైనప్పటికీ ఎన్నికల సంఘం ఇప్పుడు ఈ నియోజకవర్గానికి సంబంధించి ఏకంగా 1,47,799 పేర్లను తొలగింపు జాబితాలో చేర్చింది. అంటే సుమారు 44.76 శాతం మంది ఓటర్ల పేర్లు ఈ కేటగిరీలోకి చేరాయి.

యాకుత్?పురాలో గమనిస్తే : 3,74,948 మంది నమోదిత ఓటర్లు ఉన్న యాకుత్‌పురా నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అక్కడ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 1,39,990 ఓట్లు, పార్లమెంట్ శాసన నియోజకవర్గ ఎన్నికల్లో 1,56,341 ఓట్లు పోలైనప్పటికీ 1,54,982 మంది ఓటర్ల పేర్లను తొలగింపు జాబితాలో చేర్చారు. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ ప్రతి పది మంది ఓటర్లలో నలుగురి కంటే ఎక్కువ మంది పేర్లు తొలగింపు జాబితాలో ఉండటం గమనార్హం.

ఓటింగ్ శాతంపై ప్రభావం చూపొచ్చు : గత ఎన్నికల్లో పోలైన ఓట్ల సంఖ్య కంటే అధికంగా ఆయా నియోజకవర్గాల్లో

అందుబాటులో లేనివారు, వేరే ప్రాంతాల్లో నివాసం ఉంటున్నవారు, మరణించిన లేదా ఆచూకీ లేని ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లయితే, ఇది గత ఎన్నికల్లో నమోదైన ఓటర్ల సంఖ్యతో పోల్చితే ఓటింగ్ శాతంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. సాధారణంగా తక్కువ ఓటింగ్ శాతం నమోదయ్యే హైదరాబాద్ నియోజకవర్గాల్లోనే సర్? ద్వారా ఇలా పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లను తొలగింపులు కనిపిస్తున్నాయి. 2023లో తక్కువ పోలింగ్ నమోదైన నియోజకవర్గాల జాబితాలో మలక్‌పేట్, యాకుత్‌పురా కూడా ఉన్నాయి.

పేర్లు తొలగిపోయినట్లు తేల్చడం సరికాదు

తొలగింపు ముసాయిదా జాబితాను సిద్ధం చేసేందుకు పోలింగ్ బూత్ స్థాయి అధికారులు(బీఎల్వోలు) గైర్హాజరైన, నివాసం మార్చుకున్న లేదా మరణించిన ఓటర్లకు సంబంధించిన వాదనలు, అభ్యంతరాలను సేకరించడానికి ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేస్తున్నారు. అదే సమయంలో అధికారిక నోటీసులను కూడా జారీ చేస్తున్నారు. తొలగింపు ముసాయిదా జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరినీ తుది ఓటర్ల జాబితా నుంచి శాశ్వతంగా తొలగిపోయినట్లు ఇప్పుడే తేల్చడం తొందరపాటు అవుతుందని రాజకీయ నాయకులు వాదిస్తున్నారు. అయితే మలక్‌పేట్, యాకుత్‌పురాలో గత రెండు ఎన్నికల్లో పోలైన ఓట్ల కంటే తొలగింపు జాబితాలోని పేర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం తీవ్రంగా పరిశీలించాల్సిన విషయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెబుతున్నారు.

వైసీపీ తెలంగాణ నేతగా కోమటిరెడ్డి?

వైసీపీ పార్టీ ఎన్ఆర్ఐ టీమ్ ప్రతినిధులు నిర్వహించిన ప్రత్యక్ష ట్విట్టర్ స్పేస్ లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు పూర్తిగా పక్కదారి పడుతున్నాయని, ఈ తరుణంలో మార్పు దిశగా బలమైన అడుగులు వేయాల్సిన అవసరం వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ప్రజలకు మేలు చేసే ఒక బలమైన రాజకీయ వేదికను పునర్నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నానని, అందుకే గత కొన్ని నెలలుగా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిర్భయంగా ఖండిస్తున్నానని రాజగోపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమ పంథానే తనకు ఆదర్శమని ఈ వేదికగా రాజగోపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం తెలంగాణలో సంక్షేమ వ్యవస్థలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, విద్యా రంగానికి ఎంతో కీలకమైన ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలను కూడా ప్రభుత్వం చెల్లించలేని దయనీయమైన పరిస్థితి నెలకొందని విమర్శించారు. రాజకీయాన్ని కేవలం వ్యాపారంగా మార్చుకుని, పైసలు సంపాదించడమే ధ్యేయంగా వచ్చిన వాళ్లు రాజకీయాల్లో శాశ్వతంగా నిలబడలేరని చెప్పుకొచ్చారు.ఒకప్పుడు నగరాలకే పరిమితమైన అవినీతి, నేడు గ్రామీణ స్థాయి వరకు పాకిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు బంధు లాంటి పథకాల ద్వారా ప్రభుత్వం ఒక చేతితో రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు నటిస్తూనే, మరో చేతితో గల్లీ గల్లీలో ఉన్న బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు పెంచి ఆ డబ్బును ప్రజల నుంచి దారుణంగా గుంజుకుంటోందని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలు ప్రజలకు సంక్షేమం అందించడానికి బదులు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నాయని మండిపడ్డారు.గత వైఎస్సార్ స్వర్ణయుగాన్ని మళ్లీ ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా త్వరలోనే ఒక సంచలనాత్మక నిర్ణయంతో కూడిన ప్రజా రాజకీయ కార్యాచరణను ప్రకటిస్తానని స్పష్టం చేశారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం తెలంగాణ గడ్డపై వైఎస్ఆర్‌సీపీని తిరిగి బలోపేతం చేసి, రాష్ట్ర రాజకీయ చిత్రపటంలో కచ్చితంగా విప్లవాత్మకమైన మార్పు తీసుకువస్తానని చెప్పారు. అంటే వైఎస్ఆర్‌సీపీని ఆయన తెలంగాణలో ప్రారంభించి దానికి నాయకత్వం వహించే

దిశగా ఆలోచిస్తున్నారని అనుకోవచ్చు.రాజగోపాల్ రెడ్డి రాజకీయ ప్రయాణాన్ని పరిశీలిస్తే.. ఆయన నిత్యం ఒక సొంత ఇమేజ్, అగ్రెసివ్ మార్క్ రాజకీయం కోరుకునే నాయకుడు. గతంలో కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి, మళ్లీ అక్కడ నుంచి కాంగ్రెస్‌లోకి రావడం వెనుక ఆయన ఆశించిన రాజకీయ ప్రాధాన్యతే ముఖ్యం. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ నిరంతరం ఆలస్యం కావడం, తనకు మంత్రి పదవి దక్కకపోవడం పట్ల ఆయన వర్గం తీవ్ర తీవ్ర అసంతృప్తితో ఉంది.

ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి నాయకత్వానికి పోటీగా లేదా తన ఉనికిని చాటుకునేందుకు వైఎస్సార్ భావజాలాన్ని ప్లాట్‌ఫారమ్‌గా ఎంచుకోవడం ఆయన వ్యూహంలో భాగంగా కనిపిస్తోంది. వైఎస్సార్ పేరు తెలంగాణలో ఇప్పటికీ కొంతమంది ఓటర్లలో సానుభూతిని నింపగలదని ఆయన భావిస్తున్నారు. తెలంగాణలో ఇప్పటికీ ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో వైఎస్సార్‌పై ఉన్న అభిమానం అంతరించిపోలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లలో అసంతృప్తిగా ఉన్న ద్వితీయ శ్రేణి నేతలను, పాత వైఎస్సార్‌సీపీ క్యాడర్‌ను ఒక తాటిపైకి తెచ్చి సొంత సైన్యాన్ని నిర్మించుకోవడానికి రాజగోపాల్ రెడ్డికి ఇది ఉపయోగపడవచ్చు. ఏ నిర్ణయమైనా ధైర్యంగా తీసుకునే ఫైటింగ్ నేచర్ రాజగోపాల్ రెడ్డి సొంతం. సొంతంగా నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడని ఆయన నైజం.. తెలంగాణలో ఒక ప్రాంతీయ ప్రత్యామ్నాయాన్ని నిర్మించడానికి కావాల్సిన ఆర్థిక, రాజకీయ సత్తాను ఇస్తుంది. ఏపీకి చెందిన వైఎస్సార్‌సీపీ జెండాతో తెలంగాణలో రాజకీయం చేయడం ఎంత ప్రమాదకరమో షర్మిల అనుభవాలు నిరూపించాయి. ఏపీ కేంద్రీకృత పార్టీగా ముద్రపడిన వైఎస్సార్‌సీపీని తెలంగాణలో రీ-ఓపెన్ చేస్తే, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఆయనపై ఆంధ్రా పార్టీ అనే బలమైన తెలంగాణ సెంటిమెంట్ దాడిని విసిరే అవకాశం ఉంది.ప్రస్తుతానికి రాజగోపాల్ రెడ్డి వేస్తున్న అడుగులు కాంగ్రెస్ అధిష్ఠానంపై ఒత్తిడి పెంచే వ్యూహంలో భాగమని కొందరు విశ్లేషిస్తున్నారు. ఒకవేళ కాంగ్రెస్ కేబినెట్ పదవి ఇవ్వకపోతే, ఆయన కాంగ్రెస్‌ను వీడి సొంత దారి చూసుకోవడం ఖాయం. కానీ నేరుగా వైఎస్సార్‌సీపీ జెండా పట్టుకుంటారా లేక వైఎస్సార్ పేరుతో కొత్త రాజకీయ వేదికను ఏర్పాటు చేసి వైఎస్సార్‌సీపీ మద్దతు తీసుకుంటారా అనేది వేచి చూడాలి. తెలంగాణ రాజకీయాల్లో వాక్యూమ్ ఉందనే భావనలో రాజగోపాల్ రెడ్డి ఉన్నారు. వైఎస్సార్‌సీపీ ని తెలంగాణలో పునరుద్ధరించడం అత్యంత సాహసోపేతమైన అడుగు. ఈ రిస్క్ చేసి ఆయన తెలంగాణలో కొత్త రాజకీయ సమీకరణాలకు తెరతీస్తారా లేదా మంత్రివర్గ విస్తరణ వరకు వేచి చూస్తారా అన్నదే రాబోయే రోజుల్లో తేలనుంది.

హస్తంలో హై టెన్షన్!

-మొదటిపేజీ తరువాయి

చిక్కుముడులను, గందరగోళాన్ని, వారిలో ఉన్న మనస్పర్ధలను తొలగించేందుకే అధిష్టానం ఆదేశాలు జారీ చేశారని ఓ సీనియర్ కాంగ్రెస్ నేత వెల్లడించారు, ఎంతోకాలంగా మంత్రివర్గ విస్తరణ చేయాలని జాతీయ స్థాయి నాయకత్వం యోచిస్తుంది ఈ తరుణంలో కూడా కాంగ్రెస్ నేతలని పిలిచి ఉండవచ్చని మరో నాయకుడు తన అభిప్రాయాన్ని వెల్లడించారు. అందువల్లనే

తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఒకేరోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతలు ఢిల్లీ బాట పట్టడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. కేంద్రమంత్రులు, కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీల నేపథ్యంలో పాలనాపరమైన అంశాలతో పాటు పార్టీ వ్యవహారాలపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది.

ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్.. ఒకేరోజు హస్తినబాట పట్టిన కీలక నేతలు

తెలంగాణ కాంగ్రెస్ , కేరాఫ్ ఢిల్లీ. హస్తం పార్టీ కీలక నేతలంతా హస్తిన బాట పట్టడంతో.. అసలు ఏం జరుగుతోందన్న చర్చ జోరందుకుంది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పలువురు కేంద్రమంత్రులతోనూ భేటీ అయ్యే అవకాశం ఉంది. అదే సమయంలో కాంగ్రెస్ అగ్రనేతలతో కూడా రేవంత్ రెడ్డి భేటీ అయ్యే అవకాశం ఉండడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

ఇక ఇదే సమయంలో మంత్రి కొండా సురేఖ కూడా ఢిల్లీ చేరుకున్నారు. సురేఖ వెళ్లిన ఫ్లైట్‌లోనే మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి కూడా ఢిల్లీ వెళ్లడం ఆసక్తి రేపుతోంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ కానున్నారు కొండా సురేఖ. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అపాయింట్‌మెంట్ కూడా కోరారు సురేఖ. ముఖ్యమంత్రితోపాటు పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఇప్పటికే ఢిల్లీలో ఉండగా మంత్రులు తుమ్మల, సీతక్క కూడా వరుసగా ఢిల్లీ చేరుకుంటున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా బుధవారం ఢిల్లీ చేరుకుంటారు. కొందరు మంత్రులు పాలనాపరమైన అంశాలపై ఢిల్లీ బాటపట్టగా, మరికొందరు పార్టీ పనులపై హస్తిన చేరుకుంటున్నారు.

కీలక నేతల హస్తిన టూర్‌తో కేబినెట్ విస్తరణపై కూడా టాక్స్ వినిపిస్తున్నాయి. మంత్రిపదవిపై ఎప్పటి నుంచో ఆశలు పెట్టుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా ఢిల్లీకి వెళ్లడం, కేసీ వేణుగోపాల్‌ను కలిసే అవకాశం ఉండటం ఆసక్తి రేపుతోంది. ఇక స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఇప్పటికే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ కావడం కూడా చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ తాజా రాజకీయ పరిస్థితులపై ఖర్గేతో చర్చించిన గడ్డం ప్రసాద్.. కేబినెట్‌లో చోటు కల్పించాలని కోరినట్లు ప్రచారం జరుగుతోంది..

థౌజండ్‌వాలా

-మొదటిపేజీ తరువాయి

కానీ, ఈసారి థౌజండ్‌వాలా సెలబ్రేషన్స్‌ని కొత్తగా ప్లాన్ చేసినట్టున్నారు. ప్లాన్‌బీని అమల్లో పెట్టినట్టునట్టుంది రేవంత్ సర్కార్. ఏమిటా ప్లాన్‌బీ? ఎవరిని టార్గెట్ చెయ్యడానికి? ప్రోగ్రామ్ థీమ్ ఏంటంటే... అంబర్‌పేట్‌లో మూసీనదిపై 52 కోట్లతో కట్టిన బ్రిడ్జిని ప్రారంభించడం. తర్వాత స్పోర్ట్స్ గ్రౌండ్‌లో పబ్లిక్ మీటింగ్.. అక్కడ సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్. కానీ, ఆ స్పీచ్‌కాపీలోనే ఒక చిన్న ఛేంజ్. చిన్నది కాదు పెద్దదే. మెయిన్ అపోజిషన్ పార్టీ ఊహించిందో లేదో గాని, రేవంత్‌రెడ్డి నుంచి బిగ్ అండ్ బిగ్గర్ ఛాలెంజ్. నీ పదేళ్ల విధ్వంసం.. నా వెయ్యి రోజుల సుపరిపాలన.. ఎవరెంత తోపో తేల్చుకుందామా అని. 2023 డిసెంబర్ 7న హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో సోనియా, రాహుల్, ప్రియాంక సమక్షంలో సీఎంగా రేవంత్‌రెడ్డి...

'శుద్ధీకరణ' పేరుతో సామాజిక అవమానం...

-మొదటిపేజీ తరువాయి

నాయకుల్లో ఒకరైన ఖర్గే ప్రసంగించిన వేదికను ఆ తర్వాత 'శుద్ధి' చేయాల్సిన ప్రదేశంగా చిత్రీకరించడం ఒక వ్యక్తికి జరిగిన అవమానం మాత్రమే కాదని, తరతరాలుగా వివక్ష, సామాజిక వెలివేత, అవమానాలను ఎదుర్కొన్న కోట్లాది దళితుల ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా భావించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. "మనిషిని మనిషిగా చూడాలని రాజ్యాంగం చెబుతోందని,కానీ మనిషి నిలిచిన నేలను కూడా 'శుద్ధి' చేయాలనే మనస్తత్వం ఇంకా కొనసాగుతోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ఇటువంటి సామాజిక వివక్షకు భారతదేశం సాక్షిగా నిలవాల్సి రావడం అత్యంత దురదృష్టకరం" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.ఆగస్టు 8న హల్వానీ రామ్‌లీలా మైదానంలో జరిగిన 'విజయ్ శంఖనాద్' బహిరంగ సభలో మల్లికార్జున ఖర్గే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలపైనే ప్రసంగించారని ఉత్తమ్ గుర్తుచేశారు. ఖర్గే ఏ మతాన్నీ, ఏ వర్గాన్నీ ప్రస్తావించలేదని, ఎవరికీ వ్యతిరేకంగా మాట్లాడలేదని తెలిపారు. అయితే సభ జరిగిన రెండు రోజుల తర్వాత అదే వేదికపై శ్రీరామ్ సేన ధర్మార్థ సేవా న్యాస్‌కు చెందిన సభ్యులు 'శుద్ధీకరణ' హవనం నిర్వహించారని పేర్కొన్నారు. అవమానించినవారిని వదిలేసి... ప్రశ్నించిన రాహుల్‌పై కేసులు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈ ఘటన కంటే దానిపై అధికార వ్యవస్థ స్పందించిన తీరు మరింత(గ్ళాంతికరమని ఉత్తమ్ మండిపడ్డారు. 'శుద్ధీకరణ' కార్యక్రమాన్ని అంటరానితనానికి మరో రూపంగా అభివర్ణించిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారని తెలిపారు.అయితే అవమానకరమైన 'శుద్ధీకరణ' కార్యక్రమాన్ని నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోవడానికి బదులుగా, అదే సంస్థకు చెందిన సభ్యుడి ఫిర్యాదు ఆధారంగా ఆగస్టు 30న ఉత్తరాఖండ్ పోలీసులు రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం న్యాయాన్ని తలకిందులు చేయడమేనని విమర్శించారు. "అవమానకరమైన చర్యను చేసినవారు ప్రశ్నలకు అతీతులా? ఆ చర్యను ప్రశ్నించిన వ్యక్తే నిందితుడా? ఇదే న్యాయమైతే న్యాయం అనే పదానికే కొత్త నిర్వచనం రాయాల్సి వస్తుందని ఆయన ఘాటుగా స్పందించారు. తప్పును ప్రశ్నించిన గొంతుపై కేసు పెట్టి, తప్పుకు కారణమైన చర్యను పక్కనపెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తినే తలకిందులు చేసే రాజకీయ ధోరణి" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు.ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి, ప్రతిపక్ష నాయకులను భయపెట్టడానికి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వ్యవస్థలను రాజకీయ ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారనే ఆరోపణలకు రాహుల్ గాంధీపై నమోదైన ఎఫ్ఐఆర్ మరో ఉదాహరణగా నిలుస్తోందని అన్నారు. ఎఫ్ఐఆర్‌లతో సత్యాన్ని సంకెళ్లలో బంధించలేరు"ఎఫ్ఐఆర్‌ల సంఖ్య పెరిగితే సత్యం మారదు. కేసులు పెరిగితే ప్రశ్నలు చనిపోవు. అధికార బలం పెరిగితే రాజ్యాంగం చిన్నదైపోదు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదు. సామాజిక వివక్షను ఎదిరించడం అంతకంటే నేరం కాదు" అని ఉత్తమ్ స్పష్టం చేశారు.దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, వెనుకబడిన వర్గాలతో పాటు సమాజంలోని ప్రతి అణగారిన వర్గానికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఎన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినా కులవివక్ష, ద్వేషం, బెదిరింపు రాజకీయాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ సాగిస్తున్న పోరాటాన్ని అడ్డుకోలేరని స్పష్టం చేశారు.



రష్మిక నుంచి బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు.. మైసా రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇప్పటికే విభిన్నమైన కథలు, పాత్రలను ఎంచుకుంటూ పాన్ ఇండియా స్థాయిలో తన మార్కెట్‌ను మరింత పెంచుకుంటున్న ఈ భామ.. ఇప్పుడు మరో ఆసక్తికరమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రష్మిక ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'మైసా' విడుదల తేదీ ఖరారైంది. 'మైసా' చిత్రాన్ని 2026 నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రష్మిక చేతిలో ఈటె పట్టుకుని, అత్యంత పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించే ఇంటెన్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఇప్పటివరకు గ్లామర్, లవ్, ఫ్యామిలీ, కామెడీ వంటి విభిన్న పాత్రల్లో కనిపించిన రష్మిక.. 'మైసా'లో మాత్రం పూర్తిగా భిన్నమైన అవతార్‌లో కనిపించనుంది. ఇందులో ఆమె గోండ్ గిరిజన మహిళ, తిరుగుబాటుదారిణి పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. పాత్ర కోసం రష్మిక తన లుక్, బాడీ లాంగ్వేజ్‌లోనూ భారీ మార్పులు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. 'మైసా' కథ గిరిజన ప్రాంతాల నేపథ్యంలో సాగుతుందని తెలుస్తోంది. అక్కడి ప్రజల జీవన విధానం, వారి నమ్మకాలు, సమస్యలు, పోరాటం వంటి అంశాలను కథలో చూపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా రష్మిక పాత్ర చుట్టూనే కథనం ఎక్కువగా నడుస్తుందని టాక్. ఈ సినిమాలో రష్మిక ఇప్పటివరకు చేయని యాక్షన్ షేడ్స్‌తో కూడిన పాత్రలో కనిపించనుంది. చేతిలో ఈటె పట్టుకుని కనిపిస్తున్న పోస్టర్ చూస్తే.. సినిమాలో ఆమె పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందో అర్థమవుతోంది. ఈ సినిమా కోసం రష్మిక అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'మైసా'తో రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కొనసాగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అనిల్, అజయ్ సయ్యపురెడ్డి, శ్రీకాంత్ సాతి కలిసి అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. కథకు తగ్గట్టుగా భారీ యాక్షన్ సన్నివేశాలు, గిరిజన నేపథ్యాన్ని ప్రతిబింబించే విజువల్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే రష్మికకు 2026 చివరి రెండు నెలలు మరింత ప్రత్యేకంగా మారనున్నాయి. ఇప్పటికే విజయ్ దేవరకొండతో కలిసి నటిస్తున్న 'రణబలి' చిత్రం అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ తర్వాత కేవలం 42 రోజుల వ్యవధిలోనే 'మైసా' నవంబర్ 27న విడుదల కానుంది.

'కల్కి2'పై బిగ్ అప్‌డేట్..!

దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కిన పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఐయామ్ ది గేమ్'. ఈ చిత్రం సెప్టెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు రానుంది. వేఫెరర్ ఫిలిమ్స్ సమర్పణలో నహాస్ హిదాయత్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన నాగ్ అశ్విన్ మాట్లాడుతూ 'కల్కి2'కి సంబంధించిన అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఇప్పుడీ వీడియో వైరల్ అవుతోంది.

'ఇప్పటివరకు పది రోజుల షూటింగ్ చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. ప్రభాస్‌కు సమయం దొరకపోవడంతో లేట్ అవుతుంది. అతనికి సమయం దొరికాక పెద్ద షెడ్యూల్ ప్లాన్ చేస్తాం' అని వెల్లడించారు.

2024లో విడుదలై..

కాగా ప్రభాస్ – నాగ్ అశ్విన్ కాంబోలో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ 'కల్కి 2898 ఏడీ'. 2024 జూన్ 27న విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.1100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశాపటానీ, దీపికా పదుకొణె కీలక పాత్రల్లో నటించారు. ఇప్పుడు 'కల్కి2' కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ తరహాలో 'కల్కి2'కి సంబంధించిన అప్‌డేట్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.

దుల్కర్ సల్మాన్ 'ఐయామ్ గేమ్'కు లెంగ్తీ రన్ టైం..!

దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న యాక్షన్ థ్రిల్లర్ ఐయామ్ గేమ్. నిహాస్ హిధయత్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 20న విడుదల కావాల్సింది. కానీ పలు కారణాల వల్ల సెప్టెంబర్ 3 ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఒకేసారి పలు ప్రధాన భాషల్లో విడుదల కానుంది. ఐయామ్ గేమ్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు క్లీన్ యూ/ఏ 16ం సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ చిత్రానికి రన్ టైం 173 నిమిషాలు (2 గంటల 57 నిమిషాలు). రన్ టైం ఎక్కువ కావడం కారణంగా ఆడియెన్స్‌ను ఎంగేజ్ చేయాలంటే స్టోరీ, స్క్రీన్ ప్లే చాలా కీలకం. మరి డైరెక్టర్ లెంగ్తీ రన్ టైం సినిమా చూసేలా ప్రేక్షకులను ఎలా కుర్చీలకు కట్టిపడేస్తాడో చూడాలి. ఈ చిత్రంలో కయాదు లోహర్, ఆంటోనీ వర్గీస్, మిస్కిన్, కథిర్, సంయుక్తా విశ్వనాథన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



'ఇరుముడి'తో రవితేజ..

'మారెమ్మ'తో తమ్ముడి కొడుకు

'ఇరుముడి' హిట్ కొట్టిన రవితేజ మంచి జోష్‌లో ఉన్నాడు. ఇప్పుడు ఇతడి ఇంటి నుంచి మరో హీరో రాబోతున్నాడు. రవితేజ తమ్ముడు రఘు కొడుకు మాధవ్ ప్రధాన పాత్ర చేసిన 'మారెమ్మ' విడుదలకు సిద్ధమైంది. వచ్చే శుక్రవారం(సెప్టెంబరు 10) ఈ మూవీ థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ వదిలారు. ఇది ఆకట్టుకునేలా ఉంది. గతంలో 'లవ్ యూ ఇడియట్' అనే మూవీలో మాధవ్ హీరోగా పరిచయమయ్యాడు. కానీ ఇదొచ్చిందా లేదా అనే సంగతి జనాలకు పెద్దగా తెలీదు. తర్వాత విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే 'మారెమ్మ' ఒప్పుకొన్నాడు. ఏడాది క్రితం దీని గురించి ప్రకటన వచ్చింది. కొన్నిరోజుల క్రితం మూవీ రిలీజ్ డేట్ ప్రకటించారు. ఇప్పుడు ట్రైలర్ విడుదల చేశారు. మారెమ్మ అనే గ్రామ దేవత, ఈ దేవి కోసం పెంచే ఓ దున్నపోతు. దాన్ని కాపాలా కాసే ఓ కాపరి. ఊరిలో జరిగే కొన్ని అరిష్టాలు. ఇలా ట్రైలర్ సాగింది. తెలంగాణలోని ఓ పల్లె నేపథ్యంగా మూవీ ఉండనుంది. ఇందులో మాధవ్ సరసన దీపా బాలు హీరోయిన్‌గా చేసింది. మంచాల నాగరాజు దర్శకుడు. ఈ సినిమాతోనైనా మాధవ్ హీరోగా సక్సెస్ అందుకుంటాడేమో చూడాలి?

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223